

వివరాలు వెల్లడిస్తున్న బాలానగర్ ఏసీపీ హన్మంత రావు

## హత్య కేసులో నిందితుల అరెస్టు

జగద్గిరిగుట్ట, అక్టోబర్ 14: జగద్గిరిగుట్టలో జరిగిన యువకుడి హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. సోమవారం నిందితులను అరెస్టు చేశారు. బాలానగర్ ఏసీపీ హన్మంతరావు కథనం ప్రకారం.. దీనబంధు కాలనీకి చెందిన నదీంపాషా (21) బ్యాండుమేళం కార్మికుడు. ఈ నెల 12న అదే ప్రాంతానికి చెందిన కొందరు వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వద్ద పుట్టినరోజు వేడుకలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో నదీంపాషాకు అదే కాలనీకి చెందిన మహ్మద్ ఖలీల్(25), కట్టా ప్రసాద్ (25)తో గొడవ జరిగింది. ఆదివారం తెల్లవారు జామున వీరిద్దరూ నదీమ్ పాషాపై దాడికి పాల్పడ్డారు. ఇనుప రాడ్లతో కొట్టడంతో అతడు ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు సోమవారం నిందితులైన మహ్మద్ ఖలీల్, కట్టాప్రసాద్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపారు.

## మంగళ్‌హాట్‌లో యువకుడి హత్య



దుర్గేశ్ సింగ్ (ఫైల్)

అబిడ్స్, అక్టోబర్ 14: భూ వివాదం కేసులో సమీప బంధువులు ఓ యువకుడిని హత్య చేశారు. ఈ ఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోయర్ ధూల్‌పేట టక్కెర్‌వాడీ, లాలా తాలీమ్ ప్రాంతంలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ మహేశ్‌గౌడ్ కథనం ప్రకారం.. లాలా తాలీమ్ ప్రాంతంలో నివసించే దుర్గేశ్‌సింగ్ (38) ప్రైవేట్ ఉద్యోగి. అదే ప్రాంతంలో నివసించే సమీప బంధువులు బజరంగ్ సింగ్, సత్యనారాయణ సింగ్, తుల్జారాంసింగ్‌తో వంశ పారంపర్యంగా సంక్రమించిన ఆస్తికి సంబంధించి వివాదం ఉంది. ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి బజరంగ్ సింగ్, సత్యనారాయణ, తుల్జారాంసింగ్ కలిసి దుర్గేశ్‌సింగ్ ఇంటి వద్దకు వెళ్లి ఫోన్ చేసి బయటకు రమ్మని పిలిచారు. నిద్ర మత్తులో ఉన్న దుర్గేశ్‌సింగ్ ఇంటి బయటకు రావడంతోనే పథకం ప్రకారం ముగ్గురు కలిసి అతడిపై దాడికి పాల్పడ్డారు. ముఖం, మెడ, శరీరంలోని ఇతర భాగాలపై పిడి గుద్దులతో దాడి చేయడంతో దుర్గేశ్‌సింగ్ కుప్పకూలి పోయాడు. అనంతరం ముగ్గురు పారిపోయారు. బాధితుడి కుటుంబ సభ్యులు బయటకు వచ్చి చూడగా.. గాయాలతో కింద పడిపోయి ఉన్న దుర్గేశ్‌సింగ్ కనిపించడంతో వెంటనే అతడిని ఉస్మానియా దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు మంగళ్‌హాట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని సోమవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులకు అప్పగించారు. నిందితుల కోసం గాలిస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## ఇంటి తాళాలు పగులగొట్టి..

సైదాబాద్, అక్టోబర్ 14: ఇంటి తాళాలు పగులగొట్టిన దుండగులు బంగారు, వెండి నగలు, నగదును ఎత్తుకెళ్లారు. ఈ ఘటన సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సింగరేణి గుడిసెల్లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సింగరేణి గుడిసెల్లో నివసించే భాస్కర్ ఆదివారం ఉదయం తమ సమీప బంధువు చనిపోవడంతో ఇంటికి తాళాలు వేసి అంత్యక్రియలకు నాగార్జునసాగర్‌కు వెళ్లారు. సోమవారం ఉదయం తిరిగి వచ్చే చూడగా.. ఇంటి తాళాలు పగులగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి బీరువాలో చూడగా రూ.15 వేల నగదు, అర తులం బంగారం, 25 తులాల వెండి నగలు కనిపించలేదు. దీంతో బాధితులు సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై నవీన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**INSURANCE**

★ Become an Life Insurance Advisor with TATA-AIA. Work from anywhere 100% Digitally. Unlimited Income, Growth & International Trips Every Month. Part Time / Full Time. Call / WhatsApp: 9505931826.
NT-338861

**OLD AGE HOME**

★ వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715.
NT-334825

**PLOT FOR SALE**

★ నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా।। గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310.
NT-338776

★ గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146.
NT-338784

★ దసరా స్పెషల్ ఆఫర్... శ్రీశైలం మెయిన్ రోడ్‌లో కందుకూర్ టౌన్‌లో HMDA ప్లాట్లు, గేటెడ్ కమ్యూనిటీ, పోచారం దగ్గర HMDA ఓపెన్ ప్లాట్లు, ఆలేరు మెయిన్ రోడ్‌లో వీకెండ్ హోమ్స్ ప్లాట్లు కలవు. 7095344396.
NT-335076

**HOUSE FOR SALE**

★ Yapral Near Durgamma Temple, Independent House, North Face, G+1, 135 Sq.yds., Fully Furnished, Negotiable. Cont: 9849606836, 9100278027.
NT-334808

**WANTED**

jobs Apply Now!

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793.
NT-338777

**WANTED**

★ డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి.
NT-0190

**CHANGE OF NAME**

★ I, SYED MOHD ASLAM, S/o. S M Afsar, R/o. H.No. 6-69, Kappugadda, Shamshabad (V) & (M), RR Dist., TS. That in My Passport No: M2223052, My Wife Name is written as FAREEDA AWAD, which is spelling mistake, now I intended to Change My Wife Name in My Passport as FARIDA BEGUM instead of FAREEDA AWAD.
NT-334523

★ I, USHA JYOTHI MADAKAM, D/o. Madakam Krishna Mohan, H.No. 3-87/6/D, Plot No. 46, Aditya Nagar, Gurramguda, Nadergul (M), Ranga Reddy District, Telangana-501 510. My Name Change as per Aadhar which was MADAKAM KRISHNA MOHAN USHA JYOTHI in Passport No: M2580032 to USHA JYOTHI MADAKAM for all purposes.
NT-338796

★ I, LANKA SAMBAIAH, S/o. Late Lanka Nageswara Rao, R/o. 3-521/7, Subash Chandrabose Nagar, New Hafeezpet, Miyapur, Hyderabad-49, has Changed My Son's Name from LANKA SALMAN RAJU to LANKA NANI due to Astrology for all purposes.
NT-334523

**LOST**

★ YADLAPALLI RAVI DURGA PRASAD, S/o. Y.Sree Ramulu, R/o. P.No. 589, Kukatpally, Hyd-85, TG, have Lost My Original Passport No: G789014 while travelling. If found anyone, pls. Call: 9493015500.
NT-334832

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం)
ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205



# సికింద్రాబాద్‌లో అమ్మవారి విగ్రహం ధ్వంసం

**దోషులను కఠినంగా శిక్షించాలి**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్**

**నిందితుడు ముంబైకి చెందిన సల్మాన్‌గా గుర్తించిన పోలీసులు**

బేగంపేట, అక్టోబర్ 14: సికింద్రాబాద్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ దేవాలయంలోని అమ్మవారి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారనే విషయాన్ని తెలుసుకున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నేత మాధవీలత, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఉత్తర మండలం డీసీపీ సాధన రష్మీ, టాస్క్‌ఫోర్స్ డీసీపీలు, అందె శ్రీనివాస్, సుధీంద్ర, చికోటి ప్రవీణ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్, కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు గజ్జెల నగేశ్, నివేదిత తదితరులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని ముంబైకి చెందిన సల్మాన్‌గా పోలీసులు గుర్తించినట్టు తెలిసింది.

### దేవాలయాలపై దాడులు దారుణం: కేంద్ర మంత్రి

నగరంలో హిందూ దేవాలయాలపై వరుసగా దాడులు జరుగుతున్నాయని మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొంత మంది మతోన్మాదశక్తులు దాడులకు పాల్పడుతూ మత కల్లోలాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కొద్ది రోజుల్లోనే హైదరాబాద్ నగరంలో ఇది నాలుగో ఘటన అని గుర్తు చేశారు. మతి స్థిమితం లేని వారు హిందూ దేవాలయాలపై దాడులు చేస్తున్నారని పోలీసులు చెప్పడం సరి కాదన్నారు. దోషులు ఎంతటి వారైనా అరెస్ట్ చేసి, వారి వెనుక ఎవరి హస్తం ఉన్నదో గుర్తించాలని, వారిపైన కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మహిళా భక్తుల ఆందోళన

### దోషులను కఠినంగా శిక్షించాలి: ఎమ్మెల్యే తలసాని

ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దోషులు ఎంతటి వారైన కఠినంగా శిక్షించాలని తలసాని శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. పట్టుబడిన వ్యక్తి వద్ద నుంచి సమాచారాన్ని సేకరించి.. వెనుక ఉన్న వారిని గుర్తించి వారిని కూడా కఠినంగా శిక్షించాలన్నారు.

### చాలా బాధాకరం: గజ్జెల నగేశ్

అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా బాధాకరమని గజ్జెల నగేశ్ అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

### నిందితులను కఠినంగా శిక్షించాలి: బండి సంజయ్

ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే దీన్ని ప్రభుత్వ కుట్రగా భావించాల్సి వస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం రాత్రి ఆయన దేవాలయాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితిని స్థానికులను, పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ దేవాలయాలపై దాడి జరిగిన ప్రతిసారి పిచ్చోడు చేశాడని చెప్పడం పోలీసులకు అనవాయితీగా మారిందన్నారు. రెండు వందల ఏండ్ల చరిత్ర ఉన్న అమ్మవారిని కాలుతో తన్ని ధ్వంసం చేయడం చూసి స్థానిక మహిళలు కన్నీరు పెడుతున్నారని తెలిపారు. ఇంత జరిగినా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక్క మంత్రి కూడా రాలేదని, మాట్లాడలేదని విమర్శించారు.

## కాలు తాకిందంటూ దాడి

బంజారాహిల్స్, అక్టోబర్ 14: కాలు తాకిందంటూ రాపిడో బైక్ డ్రైవర్‌పై దాడికి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గౌతంనగర్‌కు చెందిన మహ్మద్ ఖదీర్ రాపిడో బైక్ నడిపిస్తున్నాడు. ఆదివారం రాత్రి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి హీరో బాలకృష్ణ ఇంటి మీదుగా ఫిలింనగర్ వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఖదీర్ బైక్‌ను అడ్డగించి.. పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. రోడ్డుపై వస్తుండగా కాలు తగిలిందంటూ వారు తీవ్రంగా కొట్టడంతో ముక్కు విరిగిపోయి, తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స అనంతరం బాధితుడు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## టీఎన్జీవోస్ కాలనీలో దొంగల సంచారం

శేరిలింగంపల్లి, అక్టోబర్ 14: గచ్చిబౌలి టీఎన్జీవోస్ కాలనీలో ఆయుధాలు ధరించిన దొంగలు చోరీకి యత్నించినట్టు కాలనీ వాసులు చెబుతున్నారు. దొంగలను గుర్తించిన కాలనీ వాసులు గట్టిగా కేకలు వేయడంతో పారిపోయినట్లు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గడ్డం జంగయ్య తెలిపారు. శనివారం రాత్రి 1.30 గంటల సమయంలో ముగ్గురు దొంగలు ముసుగు ధరించి టీఎన్జీవోస్ కాలనీ 172, 173, 174 ప్లాట్ నంబర్ల వద్ద రెక్కీ నిర్వహించారని, 173 ప్లాట్ వెనుక నిర్మానుష ప్రాంతం నుంచి కాలనీలోకి ప్రవేశించారని ఆయన పేర్కొన్నారు. అదే ప్రాంతంలో హాస్టల్‌లో ఉన్న యువకులు దొంగలను పసిగట్టి గట్టిగా కేకలు వేయడంతో వారు పారిపోయారని తెలిపారు. వెంటనే డయల్ 100కు సమాచారం అందించినట్టు తెలిపారు. దొంగలు తుపాకులతో సంచరించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని, ఇంతవరకు తమకు ఈ విషయంపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందలేదని గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ హబీబుల్లాఖాన్ తెలిపారు.



## పద్మశ్రీ మొగులయ్యకు న్యాయం చేస్తాం..

**రాచకొండ సీపీ సుధీర్‌బాబు**

పద్మశ్రీ కిన్నెర మొగులయ్యకు న్యాయం చేస్తామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. హయత్‌నగర్‌లో మొగులయ్యకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలోని గోడలను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేసిన సంగతి తెలిసిందే. సోమవారం ఎల్బీనగర్‌లోని రాచకొండ సీపీ క్యాంపు కార్యాలయానికి వచ్చిన మొగులయ్య నుంచి వివరాలు అడిగి తెలుసుకుని.. భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకుంటామని సీపీ హామీ ఇచ్చారు. అనంతరం మొగులయ్యకు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ మనోహర్, హయత్‌నగర్ సీఐ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు. – హయత్‌నగర్

### జీహెచ్‌ఎంసీని సందర్శించిన

## ఒడిశా ట్రైనీ ఐఏఎస్‌ల బృందం

సిటీబ్యూరో, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ) : ఒడిశా-2023 బ్యాచ్‌కు చెందిన ప్రొబెషనరీ ఐఏఎస్ అధికారుల బృందం జీహెచ్‌ఎంసీలో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేసేందుకు సోమవారం నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి.. ప్రాపర్టీ ట్యాక్స్, ఫైనాన్స్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి కీలక విభాగాల్లో తీసుకుంటున్న చర్యలు, ప్రజలకు అందిస్తున్న ఆధునిక సేవలు, సాంకేతికతపై అధ్యయనం చేశారు. జీహెచ్‌ఎంసీలో ఆయా విభాగాల ఉన్నతాధికారులు, ఐఏఎస్‌ల బృందంతో కమాండ్ కంట్రోల్ రూంలో సమావేశమై పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన, జీహెచ్‌ఎంసీ ఆదాయ వనరులకు సమకూర్చుకుంటున్న చర్యలు, పర్యావరణ సుస్థిరతకు తీసుకుంటున్న చర్యలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఐఏఎస్‌లు అడిగిన పలు ప్రశ్నలకు జీహెచ్‌ఎంసీ అధికారులు ఆయా అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్, శానిటేషన్ జాయింట్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్ఈ కోటేశ్వర్ రావు, జాయింట్ కమిషనర్ మహేశ్ కులకర్ణి, తదితరులు పాల్గొన్నారు.

## మలక్‌పేటలోని ఓ చిల్డ్రన్ ఆస్పత్రిలో దారుణం

**వైద్యుల నిర్లక్ష్యంతో మూడు నెలల బాబు మృతి.!**

**ఆస్పత్రి ఎదుట మృతుడి కుటుంబసభ్యుల ఆందోళన**

మలక్‌పేట, అక్టోబర్ 14: మలక్‌పేటలోని ఓ చిల్డ్రన్ ఆస్పత్రిలో దారుణం చోటు చేసుకుంది. వైద్యుల నిర్లక్ష్యంతో మూడు నెలల బాబు మృతి చెందాడని ఆరోపిస్తూ మృతుడి తల్లిదండ్రులు, వారి బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. బాధితుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా అక్కారం గ్రామానికి చెందిన కేతావత్ హనుమంత్ కుమారుడు (మూడు నెలలు) నిమోనియాతో అస్వస్థతకు గురికావడంతో ఈ నెల 9న మలక్‌పేటలోని ఓ చిల్డ్రన్స్ ఆస్పత్రిలో చేర్పించారు. మూడు రోజులుగా బాబును ఐసీయూలో ఉంచిన వైద్యులు, ఆదివారం బాబు ఆరోగ్యం మెరుగుపడిందంటూ జనరల్ వార్డుకు మార్చారు. సోమవారం సాయంత్రం డిశ్చార్జి చేస్తామని వైద్యులు చెప్పారని, మధ్యాహ్నం నర్స్ వచ్చి ఇంజెక్షన్ వేసిందని, ఆ తర్వాత 10 నిమిషాలకే బాబు చనిపోయాడంటూ తండ్రి హనుమంత్ ఆరోపించాడు. తన బాబు మరణానికి కారణమైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. పోలీసులు నచ్చజెప్పడంతో బాధితులు ఆందోళన విరమించారు.

# అమ్మవారి నిమజ్జనం

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులపాటు అమ్మవారు భక్తుల నుంచి విశేష పూజలందుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కొలువుదీరిన అమ్మవార్లను హుస్సేన్‌సాగర్‌తో పాటు పలు చెరువుల్లో నిమజ్జనం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావడంతో ఆయా ప్రాంతాలు సందడిగా మారాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు.





